
## జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -కలెక్టర్ వాట్సాప్ డీపీ పేరుతో ఫేక్ సందేశాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ పేరుతో గత కొద్ది రోజులుగా వస్తున్న ఫేక్ సందేశాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ఉద య్ కుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రొఫైల్ ఫోటోలో, సెల్ నెంబర్ 6026712814 నుంచి వాట్సాప్ ద్వారా పలు అదేశాలు, సూచనలు వెలువడుతున్నాయని, వీటితో జిల్లా యంత్రాంగానికి ఎటువంటి సం బంధం లేదని స్పష్టం చేశారు. ఈ ఫోన్ నెంబర్ల నుంచి వచ్చే ఆదేశా లను పట్టించుకోవద్దని జిల్లా అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు సూచించారు. ఇలా ఎవరికైనా సందేశాలు వచ్చినట్ల అయితే తమ ఉన్న తాధికారులకు సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.



కలెక్టర్ పేరిట వచ్చిన ఫేక్ సందేశాలు

## తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభదాయకం

### డ్రమ్ సీడర్ పద్ధతిలో వరిసాగు : ఏఓ నాగార్జునరెడ్డి



డ్రమ్ సీడర్ పరికరాలను పరిశీలిస్తున్న ఏఓ నాగార్జునరెడ్డి, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య

**లింగాల,డిసెంబరు 13 ప్రభాతవార్త:** వరిసాగులో రైతులు ఖర్చులు తగ్గించి లాభాలు ఎక్కువ పొందేందుకు డ్రమ్ సీడర్ సాగు విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఏఓ నాగార్జునరెడ్డి కోరారు. మంగళవారం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాబడిన లింగాల, దత్తారం గ్రామాలకు వచ్చిన డ్రమ్ సీడర్ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 40 గ్రామాలు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని, అందులో లింగాల, దత్తారం గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన గ్రామాలకు నాలుగు చొప్పున డ్రమ్ సీడర్ పరికరాలను అద్దె ప్రాతిపదికన అందజేశారు. వరిసాగు విధానంపై పర్యవేక్షిస్తూ కలుపు నీటి యాజమాన్యంపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆయా గ్రామాలకు వచ్చిన డ్రమ్ సీడర్లు వినియోగించాలంటే ఒకరోజు రూ. 250లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపిక చేయబడిన గ్రామాలకు సర్పంచ్‌లు వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. రైతులు యాసంగిలో వరిసాగు విధానంపై శిక్షణ అవగాహన నిర్వహించం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, ఏఈఓ ప్రతిమ, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, రైతులు ఎల్లేష్, మల్లేష్, శ్రీనివాసులు, శ్రీశైలం, నిరంజన్ పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు 25 వేల విరాళం



వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు రూ. 25 వేలు అందజేస్తున్న దృశ్యం

**కెటిదొడ్డి,డిసెంబరు 13 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల పరిధిలో బుధవారం గువ్వలదిన్నె గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు, గాజులపాడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి రూ.25వేలు గ్రామ వాల్మీకి నాయకులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

### ●వనపర్తి అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



అధికారులతో చర్చిస్తున్న అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మున్సిపాలిటీలను ఆహ్లాదకరమైన, ఆకర్షణీయమైన ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని సంబందిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం కొత్తకోట, పెబ్బేరు మున్సిపాలిటీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలలో గార్డెనింగ్ అభివృద్ధి చేసి అందమైన, ఆకర్షణీయమైన, ఆహ్లాదకరమైన మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. ఐలవ్ హైదరాబాద్ మాదిరిగా కొత్తకోట, పెబ్బేరు మున్సిపాలిటీల పరిధిలో రాళ్లతో సుందరంగా ఏర్పాటు చేయాలని మోడ్రన్ కొత్తకోట, మోడ్రన్ పెబ్బేరుగా అభివృద్ధి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. గార్డెనింగ్ అభివృద్ధి కొరకు కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద స్థలాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ కూడలి వద్ద, సెంట్రల్ మీడియా వద్ద గార్డెనింగ్ ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, కొత్తకోట, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ లు, మున్సిపల్ చైర్‌పర్సన్స్, కొత్తకోట, పెబ్బేరు ఏఈ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పనులు పారదర్శకంగా ఉండేలా చూడాలి

### ●గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
### ●పలు అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అయిజ,డిసెంబరు 13 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలోని పలు అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. ఇందులో భాగంగా ముందుగా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి పనులు పారదర్శకంగా ఉండేలా చూడాలని కాంట్రక్టర్‌ను అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులను పరిశీలించ రోగులకు కావాల్సిన మందులు, వసతులు ఎలా ఉన్నాయని తెలుసుకున్నారు. అనంతరం ప్రధాన రహదారిపై డివైడర్‌ను, ఉప్పల్‌దొడ్డి ఏరియాలోని బ్రిడ్జి,7వ వార్డులోని పట్టణ ప్రకృతివనం (పార్కు), సంత బజార్‌లోని బస్తీ దవాఖాన, తూంకుంట రోడ్డుకు బైపాస్ రోడ్డును పరిశీలించారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న కలెక్టర్‌కు పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. ఇందులో ఆరోగ్య కేంద్రంలోని వార్డుల్లో మంచాలను రోగులకు సరిపడా ఏర్పాటు చేయాలని అలాగే పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు ఇసుక కొరత తీవ్రంగా ఉందని ఇసుక మంజూరు చేయాలని కోరారు. అలాగే కొన్ని వార్డులలో రోడ్లపై గుంతలు తాత్కాలికంగా పూడ్చేందుకు మట్టి కావాలని కోరారు. ఇందుకు కలెక్టర్ స్పందించి మున్సిపాలిటీకి అవసరమైన మట్టి తోలుకునేలా చొరవ చూపాలని తహసిల్దార్ సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందిచే రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. అధికారులు, సిబ్బంది అందరూ అధికారులు, సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో డిఈ మల్లేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, హెల్త్ డిపార్టుమెంట్ మెడికల్ ఆఫీసర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



ప్రాథమిక ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

# తెలంగాణ సాధారణ ఎన్నికల్లో పోటీకి జనసేన కసరత్తు

### ● వనపర్తి నియోజకవర్గం కార్య నిర్వాహకుడిగా ముకుంద నాయుడు ఎంపిక

**వనపర్తి టౌన్,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని పోటీలో నిలిపేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కార్యాచరణ అందులో భాగంగా వనపర్తి నియోజకవర్గం కార్య నిర్వాహకుడిగా ముకుంద నాయుడు ఎంపిక అయినట్టు పార్టీ ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ తెలంగాణ కార్యవర్గం కసరత్తులు చేస్తున్నారు. తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్దంగా ఉండాలి అని ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ కార్యవర్గం ఆదిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రస్తుతానికి 32నియోజకవర్గాలలో కార్య నిర్వాహక ులను ఎంపికులను ఎంపిక చేసినట్లు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ నేమూరి శంకర్ గౌడ్ స్పష్టం చేశారు. వీరంతా తమకు కేటాయించిన నియోజవర్గాలలో పర్యటించి నివేదికను తయారు చేస్తారని వారు అందజేసే నివేదికకు అనుగుణంగా ఆయా నియోజవర్గంలో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తామని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరు మహేందర్ రెడ్డి, అర్హాంఖాన్, తాళ్లూరి రామ్ అభ్యర్థులను సిద్ధం చేసే పనిలో నిమగ్నమై ఉన్నట్లు నేమూరి శంకర్ తెలిపారు. జనసే న పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పని చేసిన వారికి ఎక్కువగా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మొదట విడతగా 32 మందికి కార్యనిర్వాహకులుగా ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర ఇంచార్జీ శంకర్‌గౌడ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లా నియోజకవర్గం కార్యనిర్వా హకుడిగా ముకుందా నాయుడు ఎంపికను ప్రకటించారు. ఈ సందర్భంగా ముకుంద నాయుడు పార్టీ అదినేత పవన్ కళ్యాణ్ కి పాదాభివందనాలు తెలియజేస్తూ తెలంగాణ ఇంచార్జీ శంకర్ గౌడ్‌కు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పెట్టిన మొదటి నుంచి వనపర్తి జిల్లాలో క్రియశీలకంగా పార్టీ కోసం పని చేస్తున్నందున్నందుకు గానే నేడు అధిష్టానం వనపర్తి బాద్యతలు అప్పగించడం జనసేన పార్టీ సామాన్యులకు పెద్దపీట వేస్తుందని రుజవైందని నిబద్దతో ప్రజల కోసం శ్రమించే వారికి ఉన్నత స్థితి కల్పిస్తుందని నిదర్శనమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలపై పోరాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వచ్చే ఎన్నికల్లో పార్టీని బరిలో నిలిపేందుకు అహ ర్నిశలు శ్రమిస్తామని ముకుంద నాయుడు తెలిపారు.



వనపర్తి నియోజకవర్గం కార్యనిర్వాహకుడు ముకుంద నాయుడు, బృందం

# తనువు చాలించి.. ఇతరులకు బతుకునిచ్చి

- రోడ్డుప్రమాదంలో గాయపడ్డ ఉపాధ్యాయుడు నాగేందర్ మృతి
- మృతుడి అవయవాలను దానం చేసిన కుటుంబసభ్యులు
- కౌకుంట్లలో అలుముకొన్న విషాదఛాయలు
- ఉద్యోగం చేసే డోకూర్‌లో అశ్రునయనాలతో అంతిమయాత్ర

**దేవరకద్ర,డిసెంబరు13 ప్రభాతవార్త:** ఆయన ఓ ఉపాధ్యాయుడు ...రోడ్డు ప్రమాదం రూపంలో ఆయనను మృత్యువు కభళించింది...అయినప్పటికి మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి దాని చేతిలో చివరకు ఓడిపోయాడు...విధ్యార్థులకు విధ్యాబుద్ధులు నేర్పిస్తూనే ఆ ఉపాధ్యాయుడు అనంతలోకాలను పయనమయ్యాడు.....కాని తాను చనిపోతూ ఇతరులకు బతుకునిచ్చి భౌతికంగా రియల్‌హీరో అయ్యాడు...ఆయనే దేవరకద్ర మండలం డోకూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా (ఎఫ్ఏసి) పనిచేస్తున్న కౌకుంట్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నాగేందర్(54). వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వరుసగా సెలవులు రావడంతో ఉపాధ్యాయుడు నాగేందర్ పని నిమిత్తం ఈ నెల 9న హైద్రాబాద్‌లోని ఎల్‌బినగర్‌కు వెళ్ళారు. అక్కడ రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వస్తున్న బైక్ ఆయనను ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగేందర్‌కు తలకు బలమైన గాయమైంది. ఈ విషయాన్ని గమనించిన బాటసారులు చికిత్సనిమిత్తం సమీపంలోని మలక్‌పేటలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అయితే బలంగా దెబ్బ తగలలడంతో నాగేందర్ మెదడు నరాలు చిట్లిపోయి కోమాలోకి వెళ్ళిపోయారు. అయితే వెంటిలేటర్‌పై నాగేందర్‌కు వైద్యులు చికిత్సఅందించినప్పటికి లాభం లేకుండా పోయింది. అప్పటికే నాగేందర్ బ్రేయిన్‌డెడ్ అయింది.ఈ విషయాన్ని వైద్యులు కుటుంబ సభ్యులకు తెల్పారు. అవయవాలను దానం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో నాగేందర్ కుటుంబసభ్యుల అవయవాలను దానం చేయడానికి ఒప్పుకొన్నారు. దీంతో నాగేందర్ అవయవాలను వైద్యులుతీసుకొని ప్రత్యేక అంబులెన్స్‌లో నాగేందర్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి నుండి ట్రాఫిక్ ఆంక్షల మద్య వేరే ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అనతరం నాగేందర్ పార్థీవదేహాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం అప్పజెప్పారు. మృతుడు నాగేందర్‌కు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

**డోకూర్‌లో అశ్రునయనాలతో అంతిమయాత్ర:** ఉపాధ్యాయుడు నాగేందర్ పనిచేసే దేవరకద్ర మండలం డోకూర్‌లో అశ్రునయనాలతో నాగేందర్ అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేందర్ కడసారి చూపుకు విధ్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి వీడ్కోలు పలికారు. విధ్యార్థులు బోరున విలపించిన తీరు అందరిని కలసివేసింది. పాఠశాలలో ఈ నెల 6న చివరిసారిగా నాగేందర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని సాటి ఉపాధ్యాయులతో కలసి గ్రూపు ఫోటో దిగారు. అదే చివరి ఫోటో.

**కౌకుంట్లలో అలుముకొన్న విషాదఛాయలు:** ఉపాధ్యాయుడు నాగేందర్ మృతితో ఆయన స్వగ్రామమైన కౌకుంట్లలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకొన్నాయి. ఎప్పుడూ నవ్వుతూ అందరిని ఆప్యాయతతో పలకరించే నాగేందర్ ఉపాధ్యాయుడు లేడన్న వార్తను గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పుట్టపల్లి రైల్వే స్టేషన్ నుండి గ్రామం వరకు నాగేందర్ అంతియయాత్ర నిర్వహించారు. కలసిమెలసి ఉండే నాగేందర్ మృతిచెందడంతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామం అంటే నాగేందర్‌కు ఉన లేని అభిమానం. అందుకే గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన పాల్గొనిఅందరితో కలసిమెలసి ఉంటూ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషిచేసేవారు. మంగళవారం సాయంత్రం గ్రామస్థులు,ఉపాధ్యాయులు,విధ్యార్థులు,స్నేహితుల మద్య ఉపాధ్యాయుడు నాగేందర్ దహనసంస్కారాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు రోదనలు మిన్నంటాయి.





కౌకుంట్లలో ఉపాధ్యాయుడు నాగేందర్ అంతిమయాత్ర



డోకూర్‌లో చివరిసారిగా సాటి ఉపాధ్యాయులతో ఫోటో దిగిన నాగేందర్



హైద్రాబాద్‌లో నాగేందర్ అవయవాలను అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఆధార్ ఛార్జీలు వసూలు

**అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు: వనపర్తి జిల్లా కలెక్టర్**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబరు 13 ప్రభాతవార్త :** పదేళ్లు దాటితే ఆధార్ కార్డు నవీకరణ తప్పనిసరి చేయాలని, దానివల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష సూచించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఆమె జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటి మొదటి సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ కార్డు ద్వారా బ్యాంక్ ఖాతా, సిమ్‌కార్డు, వివిధ ఉపకార వేతనాలు, ఆదాయపు పన్ను, బ్యాంకు రుణాలు,ఒకదేశం, ఒక రేషన్ కార్డు కింద దేశంలో ఎక్కడైనా సరుకులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. సుమారు వెయ్యి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నవీకరించిన ఆధార్‌తో పొందవచ్చునని, ఆధార్ కార్డులను అప్‌డేట్ చేయాలని ఆమె సూచించారు. ఆధార్‌కార్డు పొంది10 సంత్సరాలు పూర్తయిన వారు అప్‌డేట్స్ చేసుకోవాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రతి మండలానికి ఒకటి చొప్పున అవసరమైన సెంటర్లను ప్రారంభించి, ప్రజలకు అవగాహన కల్పించి అప్‌డేట్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ అప్‌డేట్ చేయడం రెండుసార్లు పూర్తి ఉచితంగా అవకాశం ఉందని, విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించిన సమాచారం, వివరాల కొరకు టోల్‌ఫ్రీ నంబర్ 1947 వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఆధార్ వివరాలు ఇతర జిల్లాల నుంచి సైతం అప్‌డేట్ అవుతున్నాయని, సమాచారం లీక్ కాకుండా జాగ్రత్త వహించాలని, బయోమెట్రిక్ సమాచారం లీక్ కావద్దని తెలిపారు. వ్యక్తిగత సమాచారం లీక్ కావద్దని తెలిపారు. వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ లీక్ చేయకుండా జాగ్రత్తలు పాటిం చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ సెంటర్‌లలో అధికంగా వసూళ్లు చేయకుండా చర్యలు తీసుకోవాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆమె సూచించారు. 2016కు ముందు ఆధార్ పొందిన వారు అప్‌డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం అప్‌డేట్ చేసిన ఆధార్ శక్తివంతమైన ఆధార్ గోడపత్రికను ఆమె విడుదల చేశారు. ఆధార్ అప్‌డేట్‌పై ఆధార్ కేంద్రం, హైదరాబాద్ వారు ప్రొజెక్టర్ ద్వారా వివిధ అంశాలను వివరించారు. గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలలో పోలీస్ శాఖ సహకారంతో విస్తృత ప్రచారం కల్పించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్, అదనపు ఎస్పీ షాకీర్‌హుస్సేన్, ఆర్డీఓ పద్మావతి, బ్యాంక్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, మీ సేవ ఆపరేటర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ పట్టణంలోని రహమనియా బ్రిడ్జి వద్ద పనులు ప్రారంభం.. ట్రాఫిక్ మళ్లింపు

- ◆హన్వాడ నుండి వన్‌టౌన్, రాయచూర్ వైపు వచ్చే భారీ వాహనాలు, బస్సులు ఎస్‌విఎస్,పాలకొండ బైపాస్ మీదుగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్లాలి.
- ◆రాయచూర్ నుండి మహబూబ్‌నగర్ బస్టాండ్‌కు వచ్చే వాహనాలు వన్‌టౌన్,భూత్పూర్ రహదారిపై పాలకొండ బైపాస్ మీదుగా వచ్చి ఎస్‌విఎస్ మీదుగా బస్టాండ్ వెళ్లాలి.. భారీ వాహనదారులు, ప్రజలు సహకరించాలి: జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 13 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలోని రహమానియా బ్రిడ్జి వద్ద రహదారి పనులు జరుగుతున్న దృష్ట్యా పట్టణంలో ట్రాఫిక్‌ను మళ్లించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. హన్వాడ నుండి వన్‌టౌన్, రాయచూర్ వైపు వచ్చే భారీ వాహనాలు, బస్సులు ఎస్‌విఎస్ మీదుగా పాలకొండ బైపాస్ రహదారిపై వన్‌టౌన్ మీదుగా వెళ్లాలని అదేవిధంగా రాయిచూర్ నుండి బస్టాండ్, హైదరాబాద్ వైపు వచ్చే భారీ వాహనాలు వన్‌టౌన్, భూత్పూర్ రోడ్ మీదుగా పాలకొండ బైపాస్, ఎస్‌విస్,బస్టాండ్ వైపుగా వెళ్లాలని ఆయన తెలిపారు.ముఖ్యంగా లారీలు,భారీ వాహనదారులు, బస్సులు తప్పనిసరిగా ఈ నియమాలు పాటించాలని కోరారు. ట్రాఫిక్ మళ్లింపుకు ప్రజలుపూర్తిగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం: డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే

**అచ్చంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలు గాయాలపాలైన, మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ రాజీవ్ ప్రమాద భీమా ప్రవేశ పెట్టిందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామంలో రాజీవ్ ప్రమాద భీమా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలు ఏదైన ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబ సభ్యులను ఆదుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ కా ంగ్రెస్ పార్టీ రాజీవ్ ప్రమాధ భీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఎలాంటి ప్రమాదం జరిగిన కార్యకర్తలకు క్లైమ్ ఇన్సూరెన్స్ విభాగం నుంచి బాధిత కుటుంబాలకు పరిహారం అందిస్తున్నామన్నారు. సభ్యత్వం పొందిన కార్యకర్తలు, నాయకులకు పథకం నుంచి నష్ట పరిహారం అందుతుందని ఆయన సూచించారు. గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తోటి కార్యకర్తలను ఆదుకోవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీటీసీ శ్రీనివాసులు, రవికుమార్, రహీం, హరినారాయణగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ప్రమాద భీమా చెక్కులు అందజేస్తున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలిచింది

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

◆ సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మల్దకల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలో వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులను అందుకున్న వారిలో జయన్న తండ్రి భీమన్నకు చికిత్స నిమిత్తం రూ. 60 వేలు, యుగందర్‌రెడ్డి తండ్రి మహానందిరెడ్డికి చికిత్స నిమిత్తం రూ. 60 వేల చెక్కును, అడివప్ప తండ్రి అంపయ్యకు రూ. 60 వేల చెక్కు, బాబీ నందిని తండ్రి సునితకు చికిత్స నిమిత్తం రూ. 48 వేలు, వెంకటన్న తండ్రి బీసన్నకు చికిత్స నిమిత్తం రూ. 32 వేలు, అనంతమ్మ భర్త హనుమంతుకు 26 వేల చెక్కు, వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి పెద్ద రంగారెడ్డికి 22 వేల చెక్కు, పెద్ద శివన్న తండ్రి గోకరికి రూ. 20 వేల చెక్కు, మాస్టర్ హరికృష్ణ తండ్రి చిన్న వెంకటేష్‌కు రూ. 18.500ల చెక్కు, హరిత తండ్రి జయకృష్ణకు రూ. 16 వేల చొప్పున సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యంకోసం పెట్టిన ఖర్చును డబ్బుల రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుంది. కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని సీఎం కెసిఆర్ పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఆసుపత్రిలో ఖర్చుపెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి రాజశేఖర్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ విష్ణు, మండల కో ఆప్షన్ మెంబర్ హైదర్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, ఆర్‌బిఎస్ పార్టీ నాయకులు, తూంకృష్ణారెడ్డి, చక్రధర్‌రెడ్డి, అజయ్, సవారన్న, నరెందర్, మధునాయకి, భాస్కర్, ఆంజనేయులు, మల్దకల్ తిమ్మరాజు, పరశురాముడు, నర్సింహులు, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించిన ప్రభుత్వ సలహాదారులు బి.ఎన్.రావు



ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలిస్తున్న బి.ఎన్ రావు

**వనపర్తి రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని కదుకుంట్ల గ్రామంలోని ఆయిల్ ఫామ్ నర్సరీని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు బి.ఎన్.రావు ప్రీ యూనిక్ ఇండియా ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించడం జరిగింది. నాణ్యమైన మొక్కలు ఉత్పత్తి చేయడానికి పాటించవలసిన జాగ్రత్తలు నర్సరీ యాజమాన్యానికి సూచించారు. ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకానికి రోజు వారిగా చేపడుతున్న చర్యలు, రైతులకు సరఫరా చేసిన మొక్కలకు గాను ప్రతి రైతు వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాల్సిందిగా నర్సరీ నిర్వాహకులను ఆదేశించడం జరిగింది. తదనంతరం కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురంలో పెంచబడుతున్న ఆయిల్‌ఫామ్ మాదిరిగా క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖాధికారి కె.సురేష్, మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖాధికారి సాయిబాబ, కెవికె మదనాపురం ప్రధాన శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, ఉద్యాన శాస్త్రవేత్త సురేష్ తో పాటు ఉద్యానధికారి శ్రీకాంత్, సురేష్, స్వరూప్, కృష్ణయ్య, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మెను ప్రకారం వసతి గృహాల్లో విద్యార్థులకు భోజనాన్ని అందించాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ వార్డెన్లను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాల వార్డెన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం భోజనాన్ని అందిస్తూ 10,9వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ట్యూటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని కోరారు. డైట్ చార్జీలు విడుదల అయ్యాయని, నిధులను వార్డెన్ల ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలన్నారు. జిల్లా నుంచి 100 మంది విద్యార్థులను పర్వతారోహణం చేసేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేయాలన్నారు. పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకొని వారిని సరైన మార్గదర్శన చేయాల్సిన బాధ్యత వసతి గృహాల అధికారులపై ఉందన్నారు. సమావేశంలో సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్, జీ.వసతి గృహాల అధికారులు రాములు, శ్రీరాములు, తరంగిణి, రమేష్, చిలుకమ్మ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన తెలంగాణ జాగృతి నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్13, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారి నివాసంలో తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ మిర్యాల పావని, తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ దారమోని గణేష్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మధ్య కాలంలో కవితపై నిర్వహించిన ఈడీ, సీబీఐ విచారణను వ్యతిరేకిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెంటమేం అందరం ఉన్నామని, నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ జాగృతి పూర్తిగా కవిత వెంట ఉంటామని తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో చారకొండ సత్యం, జ్యోతి తదితరులు ఉన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కండి



**ఖిల్లాఘణపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని మంగళ వారం తహసిల్దార్ భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేయడంతో ఒకరి ప్రాణాలను కాపాడివారు అవుతున్నారని అన్నారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశాలమేరకు మండలకేంద్రంలో రక్తదాన శిబిరంఏర్పాటు చేశామని అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పెద్దమందడి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి వెల్టూరు స్టేజీ సమీపాన జాతీయ రహదారి దగ్గర రోడ్డు దాటుతున్న వ్యక్తిని బ్లోరా ట్రావెల్ ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు వెల్టూరు గ్రామానికి చెందిన బాలస్వామి (55) గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపగా రోడ్డుపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై బైఠాయించిన వారిని తొలగించారు. కానిస్టేబుల్ దామోదర్ పూర్తి సమాచారం సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## జిల్లా రెడ్‌క్రాస్‌కు 22 అవార్డులు

### కలెక్టర్‌ను సన్మానించిన జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖ కమిటీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 13 ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో అత్యధిక సభ్యత్వ నమోదు, కరోనా సమయంలో విస్తృత సేవలందించడం, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అనాథ పాఠశాల నిర్వహణ వంటి అత్యుత్తమ సేవలందించినందుకుగాను ఇండియన్ రెడ్‌క్రాస్ రాష్ట్రశాఖ మహబూబ్‌నగర్ జిల్లాకు అత్యధికంగా 18 గోల్డ్ మెడల్స్‌తో పాటు, 4 సేవా మెడల్స్ మొత్తం 22 అవార్డులు ప్రకటించినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు లయన్ నటరాజ్ తెలిపారు. ఈ మేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖ కమిటి డా. శామ్యుల్, జగపతిరావు, రమణయ్యలు జిల్లా కలక్టర్ ఎస్.వెంకట్రావును ఆయన ఛాంబర్‌లో కలిసిన సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖను జిల్లా కలెక్టర్ అభినందించారు. గోల్డ్ మెడల్స్ పొందిన వారిలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, పూర్వపు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌లతో పాటు మరో 13 మందికి గోల్డ్ మెడల్స్, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లుకు సేవా అవార్డు, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు లయన్ నటరాజ్‌కు గోల్డ్ మెడల్, సేవా మెడల్ వచ్చిందని, మరో ముగ్గురికి కూడా సేవామెడల్స్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో కరోనా సమయంలో బాధితులకు అనేక రకాలుగా సహాయ సహకారాలను అందించడం జరిగిందని, అంతేకాక అత్యధికసభ్యత్వ నమోదుతో పాటు, ఏనుగొండలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ వంటి అంశాలలో ప్రతిభ కన బర్చడం, అలాగే బ్లడ్ డొనేషన్ క్యాంపుల నిర్వహణ వీటన్నింటిని దృష్టి లో ఉంచుకుని రాష్ట్రశాఖ జిల్లాకు 18గోల్డ్ మెడల్స్, 4 సేవా మెడల్స్ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈనెల 15న హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లోరాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఈ అవార్డులను స్వీకరించి నున్నట్లు నటరాజ్ తెలిపారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖ కమిటీ

## వీరమరణం పొందిన గోవర్ధన్‌రెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

● జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి



అమరజవాను గోవర్ధన్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త:** దేశ రక్షణ కోసం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వీరమరణం పొందిన అమర జవాను గోవర్ధన్‌రెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు ఎ. శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని సంగనోనిపల్లి గ్రామంలో అమరజవాన్ గోవర్ధన్‌రెడ్డి 8వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుకలకు మండల జడ్పీటిసి సభ్యుడువిజయభాస్కర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి కృష్ణ, మండల సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కృష్ణ, ఎస్సై శ్రీనయ్య, మండల తహసిల్దార్ ప్రేమ్‌రాజ్, గ్రామ సర్పంచ్ అనిత భీంరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గోవర్ధన్‌రెడ్డి పేరు భావితరాలకు గుర్తుండే విధంగా కోయిల్‌కొండ నుంచి నారాయణపేటకు వెళ్లే ప్రధాన రహదారికి అమరజవాను గోవర్ధన్‌రెడ్డి పేరు పెట్టాలని ఆయన ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డికి మండలాధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నిర్మించిన గ్రంథాలయానికి గ్రామంలోని చౌరస్తాకు ఇప్పటికే గోవర్ధన్‌రెడ్డి పేరు పెట్టడం జరిగిందన్నారు. దేశ రక్షణలో అమరులైన జవాన్లను స్మరించుకునేందుకు ఈ పేర్లు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి తల్లిదండ్రులు లలితమ్మ, కరుణారెడ్డి, గ్రామమాజీ సర్పంచ్‌హన్మిరెడ్డి, వింజమూరు సర్పంచ్ నారాయణరెడ్డి, డీలర్‌భీంరెడ్డి, రామునాయక్ పాల్గొన్నారు.

## అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి ఎక్కడ?

● కమీషన్లు దండుకుంటున్న పాలకవర్గం

● బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు



మురికి కాల్వలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

**అమరచింత, డిసెంబర్13 ప్రభాతవార్త:** అమరచింత నూతన మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని చెప్పిన మున్సిపాలిటీ పాలకవర్గం ఎక్కడ అభివృద్ధి చేసారో చెప్పాలని బీజేవైఎం రాష్ట్ర అధికర ప్రతినిధి మేర్వరాజు డిమాండ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మురికి కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు ఇస్తామని చెప్పి పట్టణంలో రోడ్లను అస్తవ్యస్తంగా తవ్వి ఇప్పటికే మంచినీటి సరఫరా చేయలేదని తుతు మంత్రంగా పట్టణంలో పనులు చేసి లక్షలు స్వాహా చేస్తున్నారని కమిషన్లకు మున్సిపల్ అధికారులు అమ్ముడుపోతున్నారని వారు అన్నారు. పట్టణంలో డ్రైనేజీలు, మురికినిండిన, డ్రైనేజీ పనులు చేయకపోవడం వల్ల ప్రజలు దోమల వల్ల రోగాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు డ్రైనేజీలను శుభ్రం చేయించాలని వారు కోరారు. పట్టనంలో ఎస్సీ కాలనీ నుండి మల నర్సి ములు ఇంటి వరకు రూ. 25లక్షల నిధులతో నిర్మించిన డ్రైనేజీ పనులలో అవకతవకలు జరిగాయని దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేయాలని వారు అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు టైలర్ నరసింహులు, గొల్ల శ్రీనివాస్ యాదవ్, విష్ణు ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి మాజీ సర్పంచ్ కేస్లీ చేసిన సేవలు అమోఘం



కేస్లీ విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్సీ

**వెల్దండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** ఉమ్మడి కుప్పగండ్ల గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచ్‌గా కేస్లీ చేసిన సేవలు అమోఘమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల పరిధిలోని కేస్లీతాండలో మంగళవారం స్వర్గీయ కేస్లీ విగ్రహావిష్కరణను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గిరిజనుల్లో చైతన్య ం తీసుకొచ్చిన మహిళ నాయకురాలు కేస్లీ అని, 3సార్లు వార్డు సభ్యురాలుగా, ఉమ్మడి కుప్పగండ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించుకున్న షభాష్ అనిపించుకున్నారు. వార్డు సభ్యురాలుగా ఉంటూ ఢిల్లీకి వెళ్లి ప్రధానికి సమస్యలు విన్నవించారన్నారు. ఆమె పేరిట కేస్లీ నూతన గ్రామ పంచాయతీ రూపుదిద్దుకుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బుజ్జి లక్ష్మణ్ నాయక్, రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, నాయకులు చెర్క రాజశేఖర్, తిర్మల్‌రావు, కేశమల్ల కృష్ణ, శ్రీనునాయక్, కుటుంబ సభ్యులు చంద్రు, లక్ష్మణ్, నర్సింగ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం



**వెల్దండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో ఓ ఇంటి నిర్మాణ విషయంలో చోటు చేసుకున్న గొడవలో కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని, కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికమని జవహర్ బాలల రాష్ట్ర కోఆర్డినేటర్ చల్లా అశ్లేషా వంశీచంద్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మంగళవారం మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద దర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చల్లా అశ్లేషా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం హేయమైన చర్య అని, అరెస్ట్ చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. ధర్నా నిర్వహించిన నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, మోతిలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, రాహుల్, శేఖర్, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పుల్లయ్య, గోపాల్, శ్రీకాంత్‌రెడ్డి, అజీమ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

**కోయిల్‌కొండ, డిసెంబరు13 ప్రభాతవార్త:** కోయిల్‌కొండలో మంగళవారం శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో అయ్యప్పస్వాముల మహాపడి పూజ కార్యక్రమాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి మండలంలోని అయ్యప్పస్వాములు భారీగా తరలివచ్చారు. స్వాముల మహాపడిపూజా కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లి కనులారా వీక్షించారు. అయ్యప్ప నామస్మరణతో కోయిల్‌కొండ ప్రాంతం మారుమోగిపోయింది. అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బి.కృష్ణ, ఎంపిటిసి రోజా జగన్‌గౌడ్, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అచ్చంపేట నుండి కల్వకుర్తికి బస్సు సౌకర్యం కల్పించండి

**ఉప్పునుంతల, డిసెంబరు13 ప్రభాతవార్త:** అచ్చంపేట నుండి ఉప్పునుంతల, కంసాన్‌పల్లి, చింతపల్లి మీదుగా కల్వకుర్తికి ఉదయం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు. ఉదయం వేళల్లో బస్సు సౌకర్యం లేకపోవడంతో రాజధానికి వెళ్లాలన్నా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గతంలో నడిపిన విధంగా అచ్చంపేట డిపోవారు స్పందించి ఉదయం వేళల్లో కల్వకుర్తి వరకు బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు కోరారు. కల్వకుర్తి, అచ్చంపేట డిపో మేనేజర్ల సమన్వయం లోపించడంతో అచ్చంపేట నుండి ఉప్పునుంతల, కంసాన్‌పల్లి, చింతపల్లి మీదుగా కల్వకుర్తి వెళ్లాలంటే 8 గం.ల తర్వాత బస్సు సౌకర్యం ఉందని వేకువజామున ఉంటే రాజధానికి వెళ్లి పనులు చూసుకుని తిరిగి రావడానికి సౌకర్యంగా ఉంటుందని జిల్లా ఆర్టీసి అధికారులు దీనిపై విచారణ జరిపి ఉదయం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఐజిని కలిసిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాటికుంట రామచంద్రారెడ్డి



**మల్దకల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని రెండు రోజుల పాటు ఐజి అలంపూర్, గద్వాల నియోజకవర్గాలలో పర్యటించారు. మంగళవారం ఐజి కమలహాసన్‌రెడ్డిని మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకేతో ఆయన కలిసి మాట్లాడారు. గతంలో గద్వాల డీఎస్పీగా పని చేసిన కమలహాసన్‌రెడ్డితో పరిచయం ఉండడం వల్ల ఆయన ఐజి కమలహాసన్‌రెడ్డి, రామచందర్‌రెడ్డి ఇద్దరు కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.

## బాలల పరిరక్షణ కమిటీ సమావేశం



విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**మల్దకల్, డిసెంబరు13 ప్రభాతవార్త :** మల్దకల్ మండలంలోని కుర్తిరావుల చెరువు గ్రామంలో బాలల పరిరక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలల పరిరక్షణ కమిటితో కలిసి విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై చర్చించారు. ముఖ్యంగా ప్రతి పిల్లవాన్ని బడికి పంపాలని తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది. అదే విధంగా ఎవరు కూడా బాల, బాలికలను పనిలో పెట్టుకోవద్దని అలా పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బాల్య వివాహాలు చేయవద్దని, ఎవరైనా వేధిస్తే వెంటనే షీటీంకు తెలపాలని అక్కడ వచ్చిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ, స్కూల్ హెచ్ఎం ఉపేందర్, శ్రీలక్ష్మి, బాలరక్షా భవన్ కో ఆర్డినేటర్ బి.హేమలత, చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రకాష్, అంగన్‌వాడి టీచర్లు లక్ష్మిదేవి, ఆలేషమ్మ, ఆశ కార్యకర్త శాంతకుమారి, పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు నాగేందర్‌కు శ్రద్ధాంజలి



ఉపాధ్యాయుడు నాగేందర్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**దేవరకద్ర, డిసెంబరు 13 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు నాగేందర్‌కు మంగళవారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈనెల 9న పాఠశాలలో పనిచేసే ఎఫ్ఏసి ప్రధానో పాధ్యాయుడు నాగేందర్ హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంగళవారం మృతి చెందారు. దీంతో పాఠశాలలో నాగేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతి చెందిన ఉపాధ్యాయుడు నాగేందర్ జ్ఞాపకాలను నెమరు వేసుకుని వారు శోకసంద్రంలో మునిగిపోయారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలకు పుస్తకాల వితరణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్13, ప్రభాతవార్త:** శ్రీమాధవరం హన్మంతరావు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ కపిలవాయి లింగమూర్తి గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత విలువైన గ్రంథ సంపద నాగర్‌కర్నూల్ జిల్లాకే తలమానికమని, దాన్ని జాగ్రత్తగా పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కపిలవాయి అశోక్‌బాబు మాట్లాడుతూ గ్రంథాలన్ని విషయపరంగా కవిత్వం, ఆధ్యాత్మికం, చారిత్రత్మక, సాహిత్యం, సైన్స్, నిఘంటువులు మొదలుగా విభజించి పెట్టారని, ఇది పరిశోధకులకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. కపిలవాయి లింగమూర్తి, అశోక్‌బాబులు రచించిన పలు పుస్తకాలను తాడూర్, తెల్కపల్లి, అమ్రాబాద్ గ్రంథాలయాలకు అందించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, కవులు, విద్యావంతులు, రిటైర్డు ఉద్యోగులు తదితరులు ఉన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్, అచ్చంపేట మండలాల్లో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మంగళవారం డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరామర్శించారు. అచ్చంపేట మండల ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు వీరేష్ నాయనమ్మ, అమ్రాబాద్ మండలం వెలుమపల్లి గ్రామానికి చెందిన రాములమ్మ, చింతలోనిపల్లి గ్రామానికి చెందిన సాయిలమ్మలు మృతి చెందడంతో మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతులు కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేశారని, వారి సేవలు మరువలేనివన్నారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి



ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమైన డీటీడీఓ శ్రీనివాసులు

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం డీటీడీఓ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విధులు నిర్వర్తించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించడానికి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యతావంతమైన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులపై శ్రద్ధ పెంచి అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. వంట సిబ్బంది విద్యార్థులకు నాణ్యతవంతమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్ల కుదింపు సరికాదు

**● సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు**



**వనపర్తి టౌన్,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** దళితబంధు యూనిట్ల కుదింపు సరికాదని సీపీఐజిల్లాకార్యదర్శి కె.విజయరాములు అన్నారు. రెండో విడతను వెంటనే ప్రారంభించాలని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏడాది నియోజకఎవర్గానికి 1500 మందికి దళిత బంధు ఇస్తామని మొదట్లో చెప్పారని, తరు వాత 500లకు తగ్గించారని అన్నారు. తాజాగా 200లకు తగ్గిస్తున్నట్లు వార్తలు వచ్చాయని అర్హుల్లో ఆందోళన మొదలైందని అన్నా రు. ఈ పద్ధతి కేటాయింపులు చేస్తే దశాబ్దాలైనా అర్హులు దళిత బంధు పొందలేరని అన్నారు. ఏటా 3000మందికి ఇవ్వాలని అన్నారు. డిసెంబర్1వ తేదీ నుండి2వ విడత ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని డిసెంబర్ నెల ప్రారంభమై 14 రోజులైనా ఆ ఊసే లేదని అన్నారు. జాప్యం తగ్గింపు అనుమానం పెంచుతోందని అన్నారు. ముఖ్యమంత్రి గిరిజన బంధు కూడా ప్రకటించారని నిబంధనల ప్రకారం అర్హుల సర్వే ఇంకా మొదలే కాలేదని ఆరోపించారు. దళితులు, గిరిజనులను స్వయం శక్తివంతులుగా చేసేందుకు ఉద్దేశించిన పథకాలు కుదింపు జాప్యం సరికాదని అన్నారు. ఎన్నికలహామీల్లో నిరుద్యోగభృతి ఆశలు రేపిందని అమలుకు నోచుకోలేదని ఆయన విమర్శించారు.

## ఎఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

**-తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఆండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుదుద్దీన్**




వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎఎన్‌ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఆండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుదుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఎఎన్‌ఎంలతో కలిసి ధర్నా కార ్యక్రమాన్ని నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయుష్మాన్ భారత్‌లోని అబ్బ కార్డులను ఎఎన్‌ఎంలతో ఇప్పించే పనిని ఆరోగ్య శాఖ చేస్తున్నదని, గతంలో ఇచ్చిన విధంగా ఆరోగ్య మిత్రలే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలువులు ఇవ్వాలని కోరారు. పని భారం తగ్గించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా నాయకులు అశోక్,యూనియన్ నాయకురాలుసుగుణ, హైమావతి, కళావతి, పర్వీన్, జలజ,పుష్ప ఉన్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that, my client **T. Venkat Reddy S/o Chinna Reddy,** R/o Flat No.102, Sai Nikitha Apartment, Kamala Nagar, Chaithanyapuri, Dilsukhnagar, Hyderabad, is the owner of open Plot No.4, adm. 150 sq.yards in Survey No.34, situated at Husnapur H/o Bhoothpur Village, Jadcherla Mandal, Mahaboobnagar District, having purchased the same through a registered Sale Deed document bearing No.52 of 2017, which was registered at S.R.O., Jadcherla. But my client lost the said document along all its link documents while travelling in Bus from Hyderabad to Jadcherla and inspite of best efforts made by my client, he could not trace out the same.

Therefore the general public are hereby cautioned for not to enter in to any transaction/s with regard to the said property, basing on the said Registered Sale Deed document bearing No. 52 of 2017, since it is misplaced by my client. Inspite of this publication also if any body is/are may enter into any transactions that will not valid and not binding on my client and his above said property, and you will not get any right over the said property.

**K. PRABHAKAR**
**Advocate**
Flat No.102, Shiva Sai Residency,
Cherukuthota Colony,
Saroornagar, Hyderabad,
**Cell: 8074888102.**

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబానికి నాగర్‌కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అండగా నిలిచారు. బిజినపల్లి మండలంలోని వసంతపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి దంగాట్ల లక్ష్మయ్య గారి కుమార్తె పార్వతమ్మ వివాహానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బిజనపల్లి మండల ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,అల్లోజిలు అందించారు. వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యేకు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ రథయాత్ర

**● రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్**

**రాజాపూర్,డిసెంబరు13 ప్రభాతవార్త:** బిజెపి, కేంద్ర ప్రభుత్వం, మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగడుతూ మాదిగల రథయాత్ర 3వ రోజు జడ్చర్ల నియోజకర్గం రాజాపూం మండల కేంద్రానికి చేరుకుంది. రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపుల కృష్ణయ్య మాదిగలుపెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గరజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపుల కృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ యాత్రకు జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని రాజాపూర్ మండల కేంద్రంలోని మాదిగలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ యాత్ర ఈనెల 18 వరకు కొనసాగుతుంది. డిసెంబర్ 19న ఛలో ఢిల్లీ మాదిగల లొల్లి కార్యక్రమం జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా నిర్వహించడం జరుగుతుంది. అప్పటి వరకు ఈ యాత్ర ద్వారా మాదిగలను మాదిగ ఉపకులాల ప్రజలను చైతన్యం చేసి, బిజెపిపై దండయాత్రకు సిద్ధం చేయడం జరుగుతుంది. ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల స్వప్నం. 28 సంవత్సరాల నుండి వర్గీకరణ కోసం అనేక రకాలుగా ఉద్యమాలు చేసిన, చివరకు మాదిగ బిడ్డలు ఆత్మ బలిదానాలు చేసుకున్న ఈ ప్రభుత్వాలు, పాలకులు స్పందించలేదు. ఈ రథయాత్ర మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలోని ప్రతి గ్రామ గ్రామాన తిరిగి దళితులకు బిజెపి చేస్తున్న మోసాలను ఎండగడుతూ యాత్ర చేయడం జరుగుతుంది. మొదటగా దేవరకద్ర నియోజకవర్గం, జడ్చర్ల, మహబూబ్‌నగర్ నియోజకవర్గాలోని అన్ని మండల, గ్రామ కేంద్రాలలో కొనసాగుతుంది. బిజెపి ప్రభుత్వం 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బిజెపి కేంద్రంలో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తే, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెటిన చట్టబద్ధత కల్పిస్తామని ప్రధానమంత్రి నరెంద్రమోడీ, బిజెపి సీనియర్ నాయకులు, కేంద్ర మంత్రి అమిత్‌షాలు హామీ ఇచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టారు.2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఎస్సీ వర్గీకరణ ఊసే ఎత్తడం లేదు. తిరిగి 2019లో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఎస్సీ వర్గీకరణపై నోరు మెదపకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రధానమంత్రి నరెంద్రమోడీని ప్రశ్నించారు. మాదిగ, మాదిగ ఉపకులాల ఓట్లతో అధకారంలోకి వచ్చిన బిజెపి మాదిగలను విస్మరిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారు. మాదిగలను విస్మరించిన ఏ రాజకీయ పార్టీలకు మనుగడ లేదు. మాదిగల ఆగ్రహానికి గురికాక ముందే ప్రస్తుతం జరగబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని, లేని పక్షంలో గ్రామ గ్రామాన బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని అన్నారు.1997 నుండి బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అన్నారు. దీనికి బిజెపి పూర్తి మద్దతుగా ఉంటుందని చెప్పిన బిజెపి నాయకులు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడంలేదు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఉవ్విళ్లూరుతున్న బిజెపికి మాదిగ, మాదిగ ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. జిల్లాలోనిమాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు అందరు ఏకమై బిజెపిపై మరో పోరాటానికి సిద్ధంకావాలన్నారు. కార్యక్రమంలో రాజాపూర్నాయకులు ఇస్తారయ్య, జంగయ్య, నర్సంలు, రాములు,భీమయ్య, జిల్లా కార్యదర్శి నరేష్,రావుల కృష్ణ,రమేష్, శ్రీనివాస్, సాయికుమార్ పాల్గొన్నారు.

# 19న అవినీతి, అక్రమాల గురించి కోఆపరేటివ్ కాంప్లెక్స్ ఎదుట బీజేపీ ఆందోళన కార్యక్రమం

**వనపర్తి టౌన్,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో వనపర్తి మండల బీజేపీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత కందిరీగ తాండా గ్రామ సర్పంచ్ మండల బీజేపీ అధ్యక్షులు దేవేందర్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు సీతారాములు, వనపర్తి మండల ఇన్చార్జ్ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధి బచ్చు రామ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, మండల బీజేపీ ప్రదాన కార్యదర్శులు బూతు కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి మండలంలోని పార్టీ సమస్తాగతంగా అభివృద్ధి చెందాలని ప్రతి బూత్ కమిటీని వెంటనే పూర్తి చేయాలని ఇల్లు నిర్మాణానికి బేస్మెంట్ ఎలాటిందో పార్టీ నిర్మాణానికి బూత్ కమిటీ అలాంటివని అన్ని మోర్చ కమిటీలు పూర్తి చేయాలని మండల కార్యవర్గంలో తీర్మానించారు. వనపర్తి మండలం సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ సంబందించి కిరాయి వసూళ్లలో అనేక సంవత్సరాల పాటు లక్షలాది



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు సీతారాములు

రూపాయలు అవినీతి జరిగిందని విచారణ చేసి సంబందిత అధికారులను సింగిల్‌విండో పాలకవర్గాలను రద్దు చేయాలని వనపర్తి మండల బీజేపీ కార్యవర్గం అధికారులను కోరుతున్నారు. ఈనెల 19వ తేదీన ఈ అవినీతి అక్రమాల గురించి కో ఆపరేటివ్ షాపింగ్ కాంప్లెక్స్ ముందు వనపర్తి జిల్లా కేంద్రంలో మండల బీజేపీ శాఖ తరుపున ఆందోళనకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీ, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ పదివేల కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునంప్రారంభించారు. తెలంగాణ రైతాంగానికి అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. గతంలో సరైన సమయంలో పంటలకు ఎరువులు దొరకక అనేక ఇబ్బందులు గురయ్యాని గత పాలకులు బ్లాక్లో ఎరువుల బస్తాలు అమ్ముకోవడం వల్ల రైతాంగానికి తీరని నష్టం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చాక బ్లాక్ దందాని లేకుండా నిజాయితీ పరిపాలన వ్యవసాయ దారులకు సరిపడా ఎరువులతో పాటు పెట్టుబడి సాయం చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బిందువు సిద్దానికి పరికరాలకు 70% సబ్సిడీని ఎత్తివేసిందని తీవ్రంగా రైతాంగం ఇబ్బందుల పాలు అవుతున్నారని అన్నారు. వనపర్తి నడిబొడ్డున సహకార కేంద్ర షాపింగ్ కాంప్లెక్స్‌లో కిరాయి వసూళ్లలో అనేక సంవత్సరాలు అవినీతికి పాల్పడుతున్న మరి సహకార కేంద్రగా ఉంటూ నిరంజన్ రెడ్డి నిశ్శబ్దంగా ఎందుకు ఉండాలని మండల బీజేపీ కార్యవర్గం ప్రశ్నించింది కాబట్టి ఇప్పటికైనా అవినీతి పాల్పడిన సింగిల్‌విండో కమిటీని రద్దు చేయాలని మండల బీజేపీ శాఖ డిమాండ్ చేసింది.

## రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను తొలగించాలి

**● ఎంపీడీఓ విజయ్ కుమార్**

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆగారం గ్రామ పంచాయితీ పరిధిలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు మంగళవారం ఎంపీడీఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థల పరిశీలిన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణానికి స్థలం కోసం ప్రభుత్వ భూములను పరిశీలించినట్లు తెలిపారు. నర్సరీలో విత్తనాలు నాటిన తేదీ బోర్డులు ఏఆర్పటు చేయాలని ఉపాధి హామీ పథకం 7రిజిస్టర్ లలో అప్డేట్‌గా నమోదు చేయాలని సూచించారు. ఆర్‌బి ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. మొక్కలకు పాదులు ఏర్పాటు చేసి ట్రీ గార్డ్‌లను సరిచేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. గ్రామ పంచాయితీ యాప్ లను తనిఖీ చేశారు.గ్రామ పంచాయితీల్లో రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని అన్నారు.గ్రామంలో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి గ్రామస్థులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ నరేష్, నయాబ్, తహసిల్దార్ పరమేష్, గ్రామ యువకులు శ్రీకాంత్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

## వీలైనంత ఎక్కువ నర్సరీలను ఏర్పాటు చేయండి

**◆అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కొత్తకోట,డిసెంబరు 13 ప్రభాతవార్త:** పట్టణంలో పార్కుల పనితీరు భేష్‌గా ఉందని, వీలైనంత ఎక్కువ నర్సరీలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుకేశిని, కమిషనర్ వెంకటేశ్వర్లుకు అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని పలు పార్కులను ఆయన పరిశీలించారు. తక్కువ ఖర్చుతో నాణ్యవంతంగా వెల్‌కమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని, చౌరస్తా జాతీయ రహదారిపై ఉన్న మురుగు కాల్వ పనులను వేగవంతంగా ముగించాలన్నారు. వెల్‌కమ్ బోర్డు ఏర్పాటుపై శివాజీ విగ్రహం వద్ద మొద్దుబాబు పెట్రోల్ బంక్, మదర్ థెరిస్సా విగ్రహ వద్ద స్థలాలను పరిశీలించారు. చౌరస్తాకు నలువైపులా ఏర్పాటు చేసిన మొక్కలు బాగా ఏపుగా పెరుగుతున్నాయని, ఇదే పద్ధతిలో హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చౌరస్తా, జాతీయ రహదారిపై నిర్మిస్తున్న మురుగు కాల్వలను వేగవంతం చేయాలని, విద్యుత్ స్తంభాల పనులను ఏఈ పూర్తి సమయం కేటాయించి వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. శాఖపరంగా నిర్లక్ష్యం వహిస్తే సహించమని, కొత్తగావచ్చిన ఏఈని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంటజిల్లా హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్, మున్సిపల్ సిబ్బంది రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూరు దగ్గర జాతీయ రహదారి దాటుతుండగా ఆటో ఢీకొని వ్యక్తి మృతి

- ◆ 2నెలల్లోనే 10 మంది మృతి
- ◆ 10 ఏళ్లలో వందల కొద్ది జనాలు మృత్యువాత
- ◆ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వెల్టూరు గ్రామస్థుల రాస్తారోకో
- ◆ గంటన్నర పాటు స్తంభించిన ట్రాఫిక్
- ◆ ఎల్ అండ్ టీ అధికారుల హామీతో ఆందోళన విరమించిన గ్రామస్థులు

**పెద్దమందడి,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** వెల్టూరు దగ్గర రోడ్డు దాటుతుండగా మంగళవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన గుంటి బాలస్వామి (60) అనే వ్యక్తి బొలెరో ఢీకొని మృతి చెందాడు. గుంటి బాలస్వామి వెల్టూరు నుండి హైదరాబాద్ వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా కర్నూల్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెదురు బొంగుల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వాహనంపై ఉన్న వెదురు బొంగులు కింద పడి అవి బాలస్వామికి గుచ్చుకోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. వెల్టూరు స్టేజీ దగ్గర గత నెల రోజుల నుండి దాదాపు 10 మంది దాక రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. దాదాపు 2గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. 10ఏళ్ల కాలంలో వందల మంది ఇక్కడ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంపై గ్రామస్తులు ఎల్ అండ్ టీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డు పై వెదురు బొంగులు వేసి రాస్తారోకో చేపట్టారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలనిఎల్ అండ్ టీ



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలస్వామి మృతదేహం పక్కనే రోదిస్తున్న భార్య కళావతమ్మ

అధికారులను కోరుతున్నప్పటికీ వారు స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజు ఇలా ఎంత మంది చనిపోవాలంటూ పోలీసులను ప్రశ్నించారు. రాస్తారోకో తో దాదాపు 2కిమీ మేర ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది ఈ విషయాన్ని తెలుసుకున్న కొత్తకోట సీఐపలు పోలీసు స్టేషన్‌ల ఎస్ఐలు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పిన వినలేదు. ఎల్ అండ్ టీ రూట్ ఆఫీసర్ రాజేష్ గౌడ్ ఆపరేషన్ ఇన్చార్జ్ సంతోష్ లు గ్రామస్తులతో మాట్లాడి వారం రోజుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని వచ్చే మార్చిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన లు పంపిస్తామని చెప్పడంతో గ్రామస్తులు రాస్తారోకోను విరమించారు.మృతునికి భార్య కళావతమ్మ 3కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.



జాతీయ రహదారి పై రాస్తారోకో చేస్తున్న వెల్టూరు గ్రామస్తులు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**పెద్దమందడి,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన అమరచింత చాకలి పెంటమ్మ అనారోగ్యంతో సోమవారం మరణించారుజ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాలేనందున ఇట్టి విషయాన్ని స్థానిక టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్, అడ్డాకుల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, ఇరువురి దృష్టికి తీసుకెళ్లితే వెంటనే వారు ఇరువురు కలిసి మనవతా దృక్పతంతో ఇద్దరూ రూ.5వేల చొప్పున బీద కుటుంబానికి రూ.10వేలు స్థానిక టీఆర్ఎస్ నాయకులతో పంపి ఆ కుటుంబానికి సర్పంచ్ పద్మ నరసింహ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానిక టీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. సహాయంఅందజేసిన వారిలో వార్డు మెంబర్ బాలకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్,వీరస్వామి,గురుభాస్కర్ రెడ్డి, శివ, యాదయ్య, ఆంజనేయులు,రాము,మన్యం,చాకలి శ్రీను, కృష్ణయ్య ఉన్నారు.

## 14,15వ తేదీలలో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు ఈనెల 14, 15వ తేదీలలో వనపర్తి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి హాజరవుతారని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారివెంకట్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థాయి సంఘంసభ్యులు,జిల్లాఅధికారులువిధిగాహాజరుకావాలని తెలిపారు.

## రోగులకు పండ్ల పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వెంకటేష్ అభిమాన సంఘం నేతలు

**కొత్తకోట,డిసెంబరు 13 ప్రభాతవార్త:** పట్టణంలో సినీహీరో వెంకటేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన అభిమాన సంఘం నేతలు పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప, గణేష్‌లు మాట్లాడుతూ వెంకటేష్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాసులు, వైష్ణవి, మంజు శ్రీ, నాయకులు సుభాష్, వినోద్‌సాగర్, గణేష్, వెంకటయ్య, కురుమూర్తి, శ్రీనివాసులు, రాజురెడ్డి, రాజు, రాములు, యాదగిరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

